ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 22.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారతదేశపు అత్యంత శక్తివంతమైన సాఫ్ట్ పవర్ రూపాల్లో సంగీతం ఒకటని , ఇది భాషలు, సరిహద్దులను దాటి మైత్రిని , అవగాహనను పెంపొందిస్తుందని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఉద్ఘాటించారు.

2. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా తూర్పు సరిహద్దుల్లోని భద్రతా ఏర్పాట్ల పై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

3. పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం మొదటి రెండు చరణాలను మాత్రమే పాడాలన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ తెలిపారు.

4. ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ లో పుల్లెల గాయత్రి గోపీచంద్ , ట్రీసా జాలీ జోడి కాంస్య పతకం సాధించింది.

**VP MALHAR**

భారతదేశపు అత్యంత శక్తివంతమైన సాఫ్ట్ పవర్ రూపాల్లో సంగీతం ఒకటని , ఇది భాషలు, సరిహద్దులను దాటి మైత్రిని , అవగాహనను, సద్భావనను పెంపొందిస్తుందని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఉద్ఘాటించారు. న్యూఢిల్లీలో యువతను ఉద్దేశించి నిర్వహించిన వర్షాకాల సంగీత కార్యక్రమం 'మల్హార్' ను ప్రారంభోత్సవంలో ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ... దేశంలోని

ప్రతి ప్రాంతానికి  సంగీత సంప్రదాయాలు  , శైలి ఉన్నప్పటికీ , దేశాన్ని ఐక్యం చేసే బలమైన సూత్రాలలో సంగీతం ముఖ్యమైనదని అన్నారు. సాంప్రదాయకంగా మల్హార్ రాగాలు వర్షాకాలంతో ముడిపడి ఉన్నాయని  ,  మానసిక ఉల్లాసానికి  ,  సంకేతమని,  మన సంప్రదాయాలను ప్రపంచ  వ్యాప్తంగా ఉన్న సమాజాల వద్దకు తీసుకెళ్లాలని యువతను ప్రోత్సహించారు.

NSD

**SHAH- DARJEELING**

దేశ తూర్పు సరిహద్దుల్లోని భద్రతా ఏర్పాట్లను కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈరోజు అధికారులతో  సమీక్షించారు.  పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా సిలిగురి శివార్లలోని సుక్నా వద్ద పశ్చిమ బెంగాల్ , కేంద్ర భద్రతా బలగాల సీనియర్ అధికారులతో ఈ సమావేశం నిర్వహించారు. 'చికెన్స్ నెక్' అని పిలిచే సిలిగురి కారిడార్‌లో భద్రతను బలోపేతం చేయడంపై దృష్టి సారించారు.  సరిహద్దు నిఘా ను వేగవంతం చేయడం , కేంద్ర భద్రతా దళాలు , నిఘా వర్గాలు, పరిపాలనా యంత్రాంగం మధ్య సమన్వయాన్ని మెరుగుపచేందుకు  'త్రిభుజ భద్రతా గ్రిడ్' కోసం  కార్యాచరణ సిద్ధం చేయడంపై ఈ చర్చలు సాగాయి.

NSD

**AMITSHA BHETI**

సిలిగురిలోని సుక్నా రిసార్ట్‌లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సీనియర్ గోర్ఖా నాయకులతో ఈరోజు సమావేశమాయ్యారు.  ఈ సందర్భంగా డార్జిలింగ్ లోక్‌సభ ఎంపీ రాజు బిస్టా మాట్లాడుతూ... గోర్ఖా నాయకులంతా తమ సమస్యలను  వివరించారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం బిఎస్ఎఫ్ మాజీ డైరెక్టర్  , ఉప జాతీయ భద్రతా సలహాదారు పంకజ్ సింగ్ అధ్యక్షతన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు  తెలిపారు.  డార్జిలింగ్ పర్వత ప్రాంతాలు,  తెరాయ్,  డూర్స్ ప్రాంతాల సమస్యలకు రాజ్యాంగ బద్ధంగానే పరిష్కారం లభించాలని నాయకులు పేర్కొన్నారు.

NSD

**BJP VANDEMATARAM**

వందేమాతరం వారసత్వ గౌరవం , పరిరక్షణకు సంబంధించి భారతీయ జనతా పార్టీ ఈరోజు తీర్మానాన్ని ఆమోదించింది. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కొత్తగా నియమితులైన బిజెపి జాతీయ నిర్వాహకుల సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో బిజెపి అధ్యక్షుడు నితిన్ నబీన్ మాట్లాడుతూ... పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం మొదటి రెండు చరణాలను మాత్రమే పాడాలన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని , తెలిపారు. జాతీయ గేయాన్ని రాజకీయ , మతపరమైన ఒత్తిళ్లకు, తలొగ్గే ప్రతి ప్రయత్నాన్ని తిరస్కరిస్తామన్నారు. వందేమాతరం చరిత్ర, ప్రాముఖ్యత, ఘనమైన వారసత్వాన్ని దేశంలోని ప్రతీ మూలకూ తీసుకెళ్లేందుకు దేశవ్యాప్త ప్రచారాన్ని చేపడతామని తెలిపారు. వందేమాతరాన్ని భారతదేశ జాతీయ గేయంగా , భరతమాత పట్ల భక్తి భావం , స్వాతంత్ర్య సంగ్రామ మంత్రంగా , బిజెపి భావిస్తుందని ఆయన పేర్కొన్నారు.

NSD

**BJP CONGRESS**

'వందేమాతరం' గీతంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు , భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్త ప్రచారాన్ని చేపట్టనుంది. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో బీజేపీ అధికార ప్రతినిధి సంబిత్ పాత్రా మాట్లాడుతూ. .. కొత్తగా ఎన్నికైన పార్టీ జాతీయ నిర్వాహకుల మొదటి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. న్యూఢిల్లీలోని కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఒక కార్యక్రమంలో జాతీయ గేయం వందేమాతరంలోని రెండు చరణాల తర్వాత ఆలాపనను నిలిపివేశారని బీజేపీ అధికార ప్రతినిధి తీవ్రంగా విమర్శించారు. వందేమాతరంలోని మొదటి రెండు పేరాలను మాత్రమే పాడాలంటూ 1937 అక్టోబర్‌లో చేసిన తీర్మానానికి అనుగుణంగా కాంగ్రెస్ ఇటీవల నిర్ణయం తీసుకుందని అన్నారు.

byte patra

NSD

**JAISANKAR -RUSSIA**

విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ రష్యాలో రేపటి నుండి రెండు రోజుల అధికారిక పర్యటనను ప్రారంభించనున్నారు. వాణిజ్య , ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక సహకారంపై జరిగే 27వ భారత్-రష్యా అంతర్-ప్రభుత్వ కమిషన్ సమావేశానికి కేంద్ర మంత్రి సహ-అధ్యక్షత వహిస్తారు. ఈ పర్యటనలో డాక్టర్ జైశంకర్ రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్‌తో సమావేశం కానున్నారు.

NSD

**BJP SEVA SANKALP**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ పుట్టినరోజు సందర్భంగా , యువత – సేవా కార్యక్రమాలు చేసేలా ప్రోత్సహించడానికి, భారతీయ జనతా పార్టీ దేశ వ్యాప్తంగా, నెల రోజుల పాటు 'సేవా సంకల్ప్ అభియాన్'ను నిర్వహించనుంది. ఈ సందర్భంగా న్యూఢిల్లీలో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే మాట్లాడుతూ ... ఈ ప్రచారం 2001 అక్టోబర్ 7న, గుజరాత్ ముఖ్యమంత్రిగా మోదీ ప్రమాణ స్వీకారం చేసి 25 ఏళ్ళు పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించబడుతోందని తెలిపారు.

Byte

NSD

**SC LOKADALAT**

"సమాధాన్ సమారోహ్" లో భాగంగా నిర్వహిస్తున్న మూడు రోజుల ప్రత్యేక లోక్ అదాలత్ లో, సుప్రీంకోర్టు, తొలిరోజే 400 కంటే ఎక్కువ కేసులను పరిష్కరించింది.

అత్యున్నత న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉన్న వివాహ , ఆస్తి వివాదాలు, మోటారు వాహన ప్రమాద పరిహార క్లెయిమ్‌లు , భూసేకరణ - పరిహారం అంశాలు , పన్ను వివాదాలు, అలాగే సర్వీస్, కార్మిక రంగానికి సంబంధించిన కేసులు ఈ పరిష్కారాల పరిధిలోకి వచ్చాయి. 16 ప్రత్యేక లోక్ అదాలత్ బెంచ్ ల ముందు 600కు పైగా కేసులు విచారణకు వచ్చాయి. ప్రతి బెంచ్‌లో ఇద్దరు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఉండగా , సీనియర్ న్యాయవాదులు ,

అడ్వకేట్స్-ఆన్-రికార్డ్, ఇతర న్యాయవాదులు ఉన్నారు. నిన్న ప్రారంభమైన ఈ ప్రత్యేక లోక్ అదాలత్ రేపటి వరకు కొనసాగుతుంది.

NSD

## BWF BADMINTON

ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పుల్లెల గాయత్రి గోపీచంద్ , ట్రీసా జాలీ జోడి కాంస్య పతకం సాధించింది. ఈరోజు జరిగిన మహిళల డబుల్స్ సెమీఫైనల్స్ లో చైనాకు చెందిన లియు షెంగ్షు, టాన్ నింగ్ జోడీ చేతిలో 21-18, 13-21, 8-21 తేడాతో పరాజయం పాలైంది. తొలి గేమ్‌లో ఆరంభంలో ఆధిక్యం సాధించి , ఆ తర్వాత 16-18తో వెనుకబడినప్పటికీ పుంజుకుని గేమ్‌ను గెలుచుకుంది. అయితే రెండో గేమ్‌లో 11-10తో నిలిచినా చైనా ద్వయం వేగం పెంచడంతో చేజార్చుకుంది. ఇక నిర్ణయాత్మక మూడో గేమ్‌లో చైనా జోడీ సంపూర్ణ ఆధిక్యం ప్రదర్శించడంతో భారత జంట పోటీ ఇవ్వలేక కాంస్యంతో సరిపెట్టుకుంది.

NSD

## RBI

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా RBI, ప్రత్యేక యూఎస్ డాలర్-భారత రూపాయి, ఫారెక్స్ స్వాప్ సౌకర్యం ద్వారా, 2026 ఆగస్టు 21 నాటికి 7వేల 2వందల 85 కోట్ల యూఎస్ డాలర్ల విదేశీ మారక ద్రవ్యం వచ్చిందని తెలిపింది.ఈ నిధులలో ఫారిన్ కరెన్సీ , నాన్-రెసిడెంట్ డిపాజిట్లు అత్యధికంగా 6,540 కోట్ల డాలర్లుగా ఉన్నాయి.

బలహీనపడుతున్న రూపాయి నేపథ్యంలో డాలర్ల రాకను పెంచడానికి ఆర్‌బీఐ 2026 జూన్ 8న FCNRB డిపాజిట్లు, ECB, IFCB నిధులను కవర్ చేస్తూ ,స్వాప్ సౌకర్యాన్ని ప్రారంభించింది. ఈ పథకం ఆగస్టు 31, 2026 వరకు అందుబాటులో ఉంటుంది.

NSD

## US TARIFF - CANADA

కెనడాకు చెందిన 20 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పత్తులపై అమెరికా 50 శాతం వరకు సుంకాలను విధించింది. ఈ సుంకాలు ఈరోజు తెల్లవారుజాము నుంచే అమల్లోకి వచ్చాయి.

మిత్రదేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించడానికి జరిగిన చర్చలు విఫలం కావడంతో , తాము కూడా ప్రతీకార చర్యలు చేపడతామని కెనడా ప్రకటించింది. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ మాట్లాడుతూ... అమెరికా విధించిన సుంకాలకు సమానంగా కెనడా కూడా సుంకాలను విధిస్తుందని చెప్పారు. ఈ చర్చలు విఫలం కావడానికి వాషింగ్టనే కారణమని ప్రధాని ఆరోపించారు. అమెరికా ప్రతిపాదించిన మార్పులు ఆర్థిక సూత్రాలకు విరుద్ధంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో తానే చర్చలను నిలిపివేసినట్లు కార్నీ తెలిపారు. కెనడా సంప్రదింపుల బృందాన్ని వెంటనే ఒట్టావాకు తిరిగి రావాలని ఆయన ఆదేశించారు. రాబోయే రోజుల్లో కార్మికులకు, వ్యాపారులకు కెనడా ప్రభుత్వం మద్దతును ప్రకటిస్తుందని చెప్పారు.

NSD

**UKRAIN RUSSIA DADULU**

ఉక్రెయిన్‌లో రష్యా జరిపిన డ్రోన్ , క్షిపణి దాడుల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. మధ్య ఉక్రెయిన్‌లోని షాపింగ్ సెంటర్‌పై రష్యా జరిపిన దాడిలో 16 మంది మరణించి , 130 మంది గాయపడిన మరుసటి రోజే ఈ దాడులు జరిగాయని అధికారులు తెలిపారు. తమ దళాలు లోకోమోటివ్ డిపోను ధ్వంసం చేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. రష్యన్ దళాలు ఇటీవల కైవ్ పై బాలిస్టిక్ క్షిపణి దాడులను తీవ్రతరం చేశాయి. ఉక్రెయిన్ ప్రస్తుతం యు.ఎస్. తయారీ పేట్రియాట్ వైమానిక నిరోధక క్షిపణుల కొరతను ఎదుర్కొంటోంది. ఉక్రెయిన్ ఆయుధశాలలో ఈ క్షిపణులను కూల్చివేసే సామర్థ్యం పెట్రియాట్ కు మాత్రమే ఉంది.

NSD

**RAKSHANA RANGAM**

పెరుగుతున్న స్వదేశీ రక్షణ తయారీ వ్యవస్థ బలానికి నిదర్శనంగా , కొచ్చికి చెందిన కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ మూడవ యాంటీ-సబ్‌మెరైన్ వార్‌ఫేర్ షాలో వాటర్ క్రాఫ్ట్ 'మాంగ్రోల్'ను భారత నౌకాదళానికి అందజేసింది. ఈ నౌకలో 80 శాతానికి పైగా స్వదేశీ సాంకేతికత ఉన్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది నీటి అడుగున నిఘా , తీరప్రాంత జలాల్లో జలాంతర్గామి కార్యకలాపాలు నిరోధించడంలో, మైన్ వార్‌ఫేర్ సామర్థ్యాలను కలిగి ఉంది. ఈ నౌక వాటర్

జెట్‌ల ఆధారంగా నడపబడుతుందని , అత్యాధునిక టార్పెడోలు , యాంటీ-సబ్‌మెరైన్ రాకెట్లు , అధునాతన రాడార్లు, సోనార్లతో రూపొందించబడిందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

NSD

**WEEKLY OIL**

శాశ్వత శాంతి ఒప్పందం లేకుండానే 60 రోజుల అమెరికా-ఇరాన్ అవగాహన ఒప్పందం ఈ వారంతో ముగియనుంది. దీంతో అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధరలు గత నాలుగు వారాల గరిష్ట స్థాయికి చేరాయి. వాషింగ్టన్ తమ డిమాండ్లను తీర్చే వరకు స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ జలసంధిని మూసివేసి ఉంచుతామని ఇరాన్ స్పష్టం చేయడంతో ,ఆ ప్రాంతంలో అమెరికా నౌకాదళ దిగ్బంధనం కొనసాగుతోంది. ఇరాన్ , దాని భాగస్వామ్య దేశాలపై మరింత కఠినమైన ఆర్థిక ఆంక్షలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీంతో రాబోయే వారాల్లో చమురు సరఫరా తగ్గవచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

NSD

**PAKISTAN**

పాకిస్తాన్‌లో మైనారిటీల పట్ల తీవ్ర వివక్ష , దాడులు కొనసాగుతున్నాయి. మైనారిటీ వ్యవహారాల మొదటి క్యాథలిక్ ఫెడరల్ మంత్రి , మత స్వేచ్ఛా ప్రతిపాదకుడు షాబాజ్ భట్టీ హత్య జరిగి పదిహేనేళ్లు పూర్తవుతున్నా... క్రిస్టియన్లు, హిందువులు, అహ్మదీలతో సహా ఇతర మైనారిటీ వర్గాలపై అణచివేత ఆగడం లేదు.

NSD

**SANT::RZ EP-I 22-08-2026**
**VP- MALHAAR (FOR PARIKRAMA)**

Vice President C. P. Radhakrishnan highlighted music as one of India's greatest forms of soft power, capable of transcending language and borders and fostering friendship, understanding and goodwill. He said this while inaugurating the youth-centric monsoon-themed musical programme, 'MALHAR', in New Delhi yesterday. More from our correspondent.

**V/C - SHIVANG**